# మళ్లీ మీరే రావాలి

## మసీదుల్లో నామ ప్రచారానికి అనూహ్య స్పందన





**తుమ్మకొమ్మ శ్రీనివాస్, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సోమవారం రాత్రి ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముస్లిం సోదరులు నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. మసీదు లో ప్రార్దనలు కోసం వచ్చిన ముస్లిం సోదరులు ఆప్యాయంగా నామ ఆలింగనం చేసుకొని, సంతోషం తో పలకరించారు. ఈ ఎన్నికల్లో మీకే పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నామ తో చెప్పారు. ఎంపీ నామ ను మసీదు వద్దకు వెళ్లి ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గత ఎన్నికల్లో పూర్తిస్థాయిలో తనను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపారని, ఈసారి జరిగే ఎన్నికల్లో కూడా తనను మంచి మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. గతం లో మీరు ఇచ్చిన విజయంతో పార్లమెంటుకు పోయి ఖమ్మం జిల్లా ప్రజావాణి ని పార్లమెంటులో బలంగా వినిపించి, ఎంతో అభివృద్ధి ని సాధించడం జరిగిందని, ఈ ఎన్నికల్లో కూడా తనకు ఓటు వేయాలని కోరారు. దీనికి స్పందించిన ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు ఈసారి కూడా తప్పనిసరిగా మీ కే ఓటు వేసి గెలిపిస్తామని, మీరు ఫేమస్ లీడర్ అని, పార్లమెంట్లో మీరు ప్రజా సమస్యలపై మాట్లాడుతుండగా మేమందరం ఇక్కడ చూసి ఎంతో సంతోషించామని, మళ్లీ మీరే మాకు కావాలి అని ముస్లిం సోదరులు పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా నామ అక్కడే జరుగుతున్న ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రతి ఒక్క ముస్లిం సోదరుడికి స్వయంగా భోజనం వడ్డించి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ తౌశిఫ్(బాబి), ఫిరోజ్ అప్సర్ ఇజహార్,ఫిరోజ్, షారుఖ్, నజూమోద్దీన్, తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు ఎంపీ నామా మార్కెట్ ఏరియా కార్మిక సంఘం నాయకులు నున్నా మాధవరావును స్వగృహానికి వెళ్లి కలిసి ఎన్నికల్లో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేకించి సమావేశమై ఎన్నికల గురించి చర్చించడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో వ్యాపార వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని వ్యాపార ప్రముఖులు ఈ సందర్భంగా నామ కు హామీ ఇచ్చారు. ఆ తర్వాత నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాథ్ స్వగృహానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

ఈ ఎన్నికల్లో సహకరించాలని ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ ను నామ కోరగా ఆయన సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని

# ప్రజలు క్షేమంగా ఉండాలి

## ఉగాది వేడుకల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు



**తుమ్మకొమ్మ శ్రీనివాస్, కెరటం న్యూస్**

ఖమ్మం స్వర్ణ భారతి కల్యాణ మండపంలో కమ్మ మహాజన సంఘం నేతృత్వంలో మంగళవారం కన్నుల పండువగా ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, రైతులకు, బడుగు బలహీన వర్గాలకు, పేదలందరికీ శ్రీ క్రోధ నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటికే కరువుతో, అనేక సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, రానున్న రోజుల్లో నూతన వ్యవసాయ సీజన్ మంచిగా, ఆశా జనకంగా ఉండి, పుష్కలంగా వర్గాలతో పంటలు పండి, సంతోషంగా జీవించాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా కుటుం బాలతో జీవించాలని, అనుకున్న కోరికలు, లక్ష్యాలు సిద్ధించి,భవిష్యత్ వైపు ముందుకు సాగాలని అన్నారు. పండుగను అందరూ కుటుంబాలతో, స్నేహితులతో కలిసి వైభవంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ నామ నాగేశ్వరరావు ను శాలువా తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, స్థానిక ప్రముఖులు, కమ్మ సంఘం నాయకులు ఎర్నేని రామారావు, స్థానిక ప్రముఖులు నల్లమల వెంకటేశ్వరరావు, కాటంనేని రమేష్, మోరంపూడి ప్రసాద్, తన్నీరు రవి తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్, రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.




